## దర్గాలో ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రార్థనలు



దర్గా వద్ద ముస్లింలతో ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్‌అర్బన్, అక్టోబర్ 27: మున్సిపాలిటీ పరిధిలోని ముట్రాజ్‌పల్లి దర్గాలో ముస్లింలు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనలు చేసి ఫాతిహాలు సమర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకియోద్దీన్, కౌన్సిలర్ లక్ష్మీకిషన్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ మతిన్, మదర్సా పాఠశాల చైర్మన్ హైదర్ పటేల్, ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరి, మాజీ కౌన్సిలర్ వసీంఖాన్, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎన్‌సీ సంతోష్, జానిమియా, అహ్మద్, అజహర్, షరీఫ్, యూసూఫ్, జిలాని తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలు నమ్మొద్దు



ఎల్లారెడ్డిపేటలో మాట్లాడుతున్న నాయకులు

తొగుట, అక్టోబరు 27: దుబ్బాకలో బీఆర్‌ఎస్ విజయం ఎప్పుడో ఖాయమైందని, మెజార్టీపైనే దృష్టి సారిస్తున్నామని మండలంలోని ఎల్లారెడ్డిపేట సర్పంచ్, ఎంపీటీసీ సిరినేని గోవర్ధన్‌రెడ్డి, వెల్పుల స్వామి అన్నారు. ఎల్లారెడ్డిపేటలో బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు వెంకట్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు. ఎల్లారెడ్డిపేట గ్రామం మొదటి నుంచి బీఆర్‌ఎస్‌కు అడ్డాగా ఉందని, భారీ మెజార్టీ తీసుకురావడానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఎండీ కలీమొద్దీన్, సిద్దిపేట ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభాకరవర్మ, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లు దోమల కొమురయ్య, కంది రాంరెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షుడు బోధనం కనకయ్య, బీఆర్‌ఎస్ మండల మాజీ అధ్యక్షులు చిలువేరి రాంరెడ్డి, చిలువేరి మల్లారెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు మాదాసు అరుణ్‌కుమార్, నాయకులు పాల లక్ష్మణ్‌గౌడ్, బక్క కనకయ్య, సుతారి రమేశ్, ఐలయ్య, కుర్మ పోచయ్య, బుర్ర నర్సింహులు గౌడ్, గంటా రవీందర్, నందారం నరేందర్‌గౌడ్, కుమార్ సేటు, బుర్ర నర్సింహులు గౌడ్, ప్రవీణ్, భాస్కర్, మొహినొద్దీన్ ఉన్నారు.

## అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

జగదేవ్‌పూర్, అక్టోబర్ 27: తెలంగాణ అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్‌ను మూడోసారి లక్ష ఓట్ల మెజార్టీతో గెలపించుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రాచర్ల నరేశ్, పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్‌లు అన్నారు. శుక్రవారం మండలం కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సీఎం కేసీఆర్‌కు ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు ప్రజలకు మాయమాటలు చెప్పేందుకు పల్లెల్లోకి వస్తున్నారని ఆరోపించారు. బీఆర్‌ఎస్ గెలుపునకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్‌గౌడ్, సర్పంచులు వెంకట్‌రామ్‌రెడ్డి, లావణ్యామల్లేశం ఉన్నారు.

## బడిలో 'సీఎం కేసీఆర్ అల్పాహారం' ప్రారంభం

హుస్నాబాద్‌రూరల్, అక్టోబర్ 27: మండలంలోని పోతారం(ఎస్) ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం సీఎం అల్పాహారం పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మనీలా మాట్లాడుతూ విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు ఉదయం కూడా అల్పాహారం అందిస్తున్నదన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకర్‌నాయక్, సీఆర్పీ ఉన్నారు.

# సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దాం

హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న



సతీశ్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న

హుస్నాబాద్‌టౌన్, అక్టోబర్ 27: హుస్నాబాద్ ఎమ్మెల్యేగా అజాతశత్రువు బీఆర్‌ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్‌ను మూడోసారి భారీ మెజార్టీతో గెలిపిద్దామని హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితా వెంకన్న పిలుపునిచ్చారు. పట్టణంలోని 13వ వార్డులో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణాన్ని కోట్లాదిరూపాయలతో అభివృద్ధి చేసిన నాయకుడు సతీశ్‌కుమార్ అన్నారు. అందరికీ సమన్యాయం చేస్తున్న బీఆర్‌ఎస్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న మచ్చలేని నాయకుడు సతీశ్‌కుమార్ అని, కారు గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, మాజీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టి గోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు బొల్లి కల్పన, కొంకట నళినిదేవి, వాల సుప్రజ, గూళ్ల రాజు, బొజ్జ హరీశ్, కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, అయూబ్, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, బీఆర్‌ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు బండి పుష్ప, బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు మేకల వికాస్‌యాదవ్, బీఆర్‌ఎస్ నాయకులు లక్ష్మణ్ నాయక్, కూతాటి విజయభాస్కర్, గోనెల మధుకర్, పచ్చిమట్ల శ్రీకాంత్, బొల్లి శ్రీనివాస్, పూదరి రవీందర్, పూదరి శ్రీనివాస్, భాషవేని రాజయ్య, ముప్పిడి రాజిరెడ్డి, గడ్డం సదానందం, దొంతరబోయిన శ్రీనివాస్ ఉన్నారు.

## కాంగ్రెస్, బీజేపీని భూస్థాపితం చేయాలి



మాట్లాడుతున్న వెంకట్‌నర్సింహారెడ్డి, తదితరులు

రాయపోల్, అక్టోబర్ 27: కాంగ్రెస్ రైతు వ్యతిరేక పార్టీగా మారిందని, రైతు బంధు నిలిపివేయాలని ఈసీకి ఫిర్యాదు చేసిన పార్టీలకు ఓట్లు వేయవద్దని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు, రాయపోల్ మండల సమన్వయ సమితి ఇన్‌చార్జి కోమటి వెంకట్‌నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని మంతూర్, అనాజీపూర్, పెద్దాఆరెపల్లి, చిన్నమాసంపల్లి, లింగారెడ్డిపల్లి, కొత్తపల్లి తదితర గ్రామాల్లో పార్టీ శ్రేణులతో కలిసి పర్యటించారు. నేటి నుంచి దుబ్బాక బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం చేస్తున్న నేపథ్యంలో కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దుబ్బాకలో కాంగ్రెస్, బీజేపీలను భూస్థాపితం చేయాలన్నారు. ఈ సందర్భంగా కొత్త ప్రభాకర్‌రెడ్డి ప్రచార షెడ్యూల్‌ను వివరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు మామిడి మోహన్‌రెడ్డి, జడ్పీటీసీ యాదగిరి, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు రేకుల నర్సింహారెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ మురళి, మాజీ ఎంపీపీ రామకృష్ణారెడ్డి, నాయకులు మంజూర్, కమ్మరి శ్రీనివాస్‌చారి, నవీన్‌గౌడ్, ప్రవీణ్, ఇప్ప దయాకర్, రాజిరెడ్డి, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

## ఈటలకు ప్రజలే బుద్ధి చెబుతారు



మాట్లాడుతున్న సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు చంద్రమోహన్‌రెడ్డి

గజ్వేల్, అక్టోబర్ 27: గజ్వేల్‌లో జరిగిన సభలో సర్పంచ్‌లకు గిరాకీ ఎక్కువని కించపరిచేలా మాట్లాడిన బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు ఈ ఎన్నికల్లో గజ్వేల్‌లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు చెరుకు చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులపై చేసిన వ్యాఖ్యలు తమ ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయన్నారు. తొమ్మిదిన్నరేండ్లలో సీఎం కేసీఆర్ కృషితోనే గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. సర్పంచ్‌లు అంగట్లో అమ్ముడుపోయే సరుకులు కాదని, తమ సత్తా ఎంటో చూపిస్తామని హెచ్చరించారు. కేసీఆర్‌ను మరోసారి హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా చూడాలనే ఆశయంతో ప్రతి ఓటరు ఉన్నారన్నారు. నమ్మిన వారికి సున్నం పెట్టే రకం తాము కాదన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బెండే మధు, సర్పంచ్‌లు బాల్‌చంద్రం, బాపిరెడ్డి, శివయ్య, శేఖర్, మహేందర్, చాడా శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, పాండు, సయ్యద్‌లున్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



జాలిగామలో పరామర్శిస్తున్న ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్

గజ్వేల్, అక్టోబర్ 27: మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ప్రమాదవశాత్తు, వివిధ కారణాలతో మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యులను శుక్రవారం ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బెండే మధు పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. మండల పరిధిలోని జాలిగామ గ్రామానికి చెందిన కుమ్మరి కనకయ్య, అతని కుమారుడు భాస్కర్ ఇద్దరు ప్రమాదవశాత్తు కరెంట్‌షాక్ తగిలి వ్యవసాయ పొలం వద్ద మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మంత్రి హరీశ్‌రావు ఆదేశానుసారం రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు. శేర్‌పల్లి గ్రామానికి చెందిన భూపాల్, రిమ్మనగూడ గ్రామానికి చెందిన ఎన్కపల్లి రాజయ్య మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను పరిమర్శించి ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ బొల్లారం ఎల్లయ్య, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రమేశ్‌గౌడ్, సర్పంచ్ శివయ్య, ఎంపీటీసీ రాజయ్య, నాయకులు ఆశోక్‌రావు, బీమప్ప, బాల్‌రాజు, శ్రీనివాస్‌రెడ్డి, రాజాగౌడ్, అంజనేయులు, మల్ల య్య, నరేందర్‌రెడ్డి, కనకయ్య, యశ్వంత్ ఉన్నారు.

## సీఎం కేసీఆర్‌కు ఒగ్గు కళాకారుల మద్దతు



ఎఫ్‌డీసీ చైర్మన్‌కు తీర్మానపత్రాన్ని అందజేస్తున్న ఒగ్గు కళాకారులు

గజ్వేల్‌అర్బన్, అక్టోబర్ 27: సబ్బండవర్గాల సంక్షేమానికి పెద్దపీట వేసిన సీఎం కేసీఆర్‌కే మద్దతు ఇస్తున్నట్లు ఒగ్గు కళాకారులు వెల్లడించారు. ఈమేరకు ఏకగ్రీవంగా తీర్మానం చేస్తూ శుక్రవారం గజ్వేల్‌లో ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డికి తీర్మాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రంలోనిఅన్ని వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు నవాజ్‌మీరా, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, నాయకులు ఆకుల దేవేందర్, గంగిశెట్టి రవీందర్, ఒగ్గు కళాకారులు పాల్గొన్నారు.

## ప్రజల ఆత్మగౌరవ ప్రతీక కేసీఆర్



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

వర్గల్, అక్టోబర్ 27: సమాజంలో ప్రతీ కుటుంబం గౌరవంగా బతకాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయాలను పక్కనబెట్టి పాలన చేస్తుంటే ఓర్వలేని ప్రతిపక్షాలు అడ్డగోలు విమర్శలు చేయడం సిగ్గుచేటని బీఆర్‌ఎస్ వర్గల్ మండల నాయకులు అన్నారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. బీఆర్‌ఎస్ మేనిఫెస్టోను కాపీకొట్టిన కాంగ్రెస్‌ను ప్రజలు ఎలా నమ్ముతారన్నారు. కేంద్రంలోని బీజేపీ పేదల సంపదను పెద్దలకు దోచిపెట్టడమే లక్ష్యంగా పని చేస్తున్నదని ఆరోపించారు. సీఎం కేసీఆర్‌కు భారీ మెజార్టీ వచ్చేలా ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి, జడ్పీటీసీ బాలమల్లు, ఎంపీపీ లతారమేశ్‌గౌడ్, మాజీ అధ్యక్షుడు దేవగనిక నాగరాజు, ప్యాక్స్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, నాయకులు బాల్‌రెడ్డి, నెంటూర్ మాజీ ఎంపీటీసీ గడివెనుక జయరాములుగౌడ్, బీఆర్‌ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉప్పరి కరుణాకర్, యూత్‌విభాగం నాయకులు దిలీప్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం

హుస్నాబాద్‌రూరల్, అక్టోబర్ 27: హుస్నాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో శనివారం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ ప్రచారం నిర్వహించనున్నారు. మండలంలోని తోటపల్లి, గాంధీనగర్, మాలపల్లి, మడద, రాములపల్లి, పొట్లపల్లి, బంజేరుపల్లి, కూచనపల్లి, పందిల్ల గ్రామాల్లో ఆయన ప్రచారం చేయనున్నారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు ప్రచారం కొనసాగనుంది. పార్టీ కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజలు ప్రచార సభలో పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వంగ వెంకట్రాంరెడ్డి కోరారు.